క్లుప్తంగా

ప్రతి ఇంటా సంక్షేమ వెలుగులు



వేములపాడులో మాట్లాడుతున్న చింతలచెర్వు సత్యనారాయణరెడ్డి

హనుమంతునిపాడు: సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పాలనలో ప్రతి ఇంటా సంక్షేమ వెలుగులు నింపారని రెడ్డి కార్పొరేషన్‌చైర్మన్ చింతలచెరువు సత్యనారాయణరెడ్డి అన్నారు. మండలంలోని వేములపాడు, హనుమంతునిపాడు, గాయంవారిపల్లి గ్రామాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైఎస్సార్ సీపీ ఇన్‌చార్జి దద్దాల నారాయణ యాదవ్‌ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. జగన్‌మోహన్‌రెడ్డి మళ్లీ సీఎం అయితేనే సంక్షేమ పథకాలు కొనసాగుతాయన్నారు. వైస్ ఎంపీపీ కొదమల బెంజి, ఎంపీటీసీ నారాయణస్వామి, రైతు సంఘ అధ్యక్షుడు శ్యామల సాంబిరెడ్డి, మాజీ సర్పంచ్ కొండపురెడ్డి నారాయణరెడ్డి, సీతారాంపురం సర్పంచ్ మారంరెడ్డి రవేంద్రరెడ్డి పాల్గొన్నారు.

శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే చర్యలు



వెంకటాపురం స్థానికులతో మాట్లాడుతున్న సీఐ రామానాయక్

పామూరు: ఎన్నికల సందర్భంలో శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని సీఐ రామానాయక్ అన్నారు. మండలంలోని వెంకటాపురంలో ఆదివారం సాయంత్రం పోలింగ్ బూత్‌లను పరిశీలించి అనంతరం గ్రామస్తులతో మాట్లాడారు. ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు సహకరించాలన్నారు. గత ఎన్నికల సందర్భంలో ఘటనలపై ఆరాతీశారు.

భక్తిశ్రద్ధలతో కూష్మాండ హోమం



కూష్మాండహోమం నిర్వహిస్తున్న అర్చకులు, భక్తులు

సీఎస్‌పురం(పామూరు): ప్రముఖ పుణ్యక్షేత్రం మండలంలోని మిట్టపాలెం నారాయణస్వామి ఆలయంలో ఆదివారం మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో భాగంగా కూష్మాండహోమం ఘనంగా నిర్వహించారు. అర్చకులు మంకాల సత్యనారాయణ, శివప్రసాద్‌శర్మలు నారాయణస్వామివారికి అభిషేకం, విశిష్ట పూజలు చేశారు. అనంతరం రాత్రికి స్వామికి పల్లకిసేవ, శ్రీదేవి భూదేవి సమేత విష్ణుమూర్తి స్వామికి గ్రామోత్సవం వైభవంగా నిర్వహించారు. ఆలయ వ్యవస్థాపక చైర్మన్ కొమ్మినేని చిన్న ఆదినారాయణ, ఈఓ శ్రీగిరిరాజు నరసింహబాబు, కొమినేని వెంకట్రావు పాల్గొన్నారు.

నేడు ఎమ్మెల్యే రాక

లింగసముద్రం: వైఎస్సార్ సీపీ కందుకూరు ఇన్‌చార్జి, కనిగిరి ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్ లింగసముద్రంలోని వైఎస్సార్ సీపీ కార్యాలయానికి సోమవారం ఉదయం 10 గంటలకు చేరుకుంటారని వైఎస్సార్ సీపీ కన్వీనర్ పిచ్చపాటి తిరుపతిరెడ్డి తెలిపారు. మండలంలోని అన్ని గ్రామాల్లో ఉన్న వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొనాలని కోరారు.

క్షతగాత్రుడిని పరామర్శించిన బుర్రా



వీరయ్యను పరామర్శిస్తున్న బుర్రా మధుసూదన్ యాదవ్

కందుకూరు రూరల్: మండలంలోని దొండపాడు గ్రామానికి చెందిన పాట్లూరి వీరయ్య విద్యుత్ పనులు చేసుకుంటూ స్తంభం పైనుంచి జారిపడి గాయాలయ్యాయి. కందుకూరు ఏరియా వైద్యశాలలో చికిత్స పొందుతున్న వీరయ్యను సమన్వయకర్త బుర్రా మధుసూదన్ యాదవ్ పరామర్శించారు. వీరయ్యకు ఆర్థిక సాయం అందజేసి ధైర్యం చెప్పారు. ఆయన వెంట వైఎస్సార్ సీపీ నాయకులు ఎస్‌కే.రఫీ, గంగిరెడ్డి, తదితరులు ఉన్నారు.

ఆటో, కారు ఢీ

- ఇద్దరికి తీవ్ర గాయాలు

గుడ్లూరు: కారును ఆటో ఢీకొనడంతో ఇద్దరు కూలీలకు త్రీవ గాయాలయ్యాయి. ఈ సంఘటన గుడ్లూరు, తెట్టు ప్రధాన రహదారిలో పోట్లూరు వద్ద ఆదివారం జరిగింది. వివరాల ప్రకారం.. చెమిడిదిపాడు గ్రామానికి చెందిన కూలీలు ఆటోలో జామాయిల్ కర్ర కొట్టుడుకు వెళ్లి తిరిగి మధ్యాహ్నం సమయంలో చెమిడిదిపాడుకు వస్తుండగా పోట్లూరు వద్దకు వచ్చేసరికి కందుకూరు నుంచి నెల్లూరుకు వెళుతున్న కారు ఎదురెదురుగా ఢీకొన్నాయి. ప్రమాదంలో ఆటోలో ఉన్న మాల్యాద్రి, చినకొండయ్యలకు తీవ్ర గాయాలయ్యాయి. వారికి 108లో కావలి తరలించారు. పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

పేదల ఇళ్లకు యాజమాన్య హక్కులు

- కొండపి నియోజకవర్గంలో 9,261 మందికి ఇళ్ల పట్టాలు
- 6,500 మంది లబ్ధిదారులకు రిజిస్ట్రేషన్ పత్రాలు పంపిణీ
- మిగిలిన లబ్ధిదారులకు త్వరలోనే అందజేస్తాం
- రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖా మంత్రి డాక్టర్ సురేష్



సింగరాయకొండలో లబ్ధిదారులకు ఇళ్ల రిజిస్ట్రేషన్ పత్రాలు పంపిణీ చేస్తున్న మంత్రి సురేష్

సింగరాయకొండ(మద్దిపూడి): రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నవరత్నాల పథకాల్లో భాగంగా జగనన్న కాలనీల్లో ఇచ్చిన ఇళ్ల పట్టాలకు పూర్తి యాజమాన్య హక్కులు కల్పిస్తున్నట్లు రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖా మంత్రి, వైఎస్సార్ సీపీ కొండపి నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ ఆదిమూలపు సురేష్ పేర్కొన్నారు. సింగరాయకొండ మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో ఆదివారం సాయంత్రం నిర్వహించిన నియోజకవర్గ స్థాయి ఇళ్ల పట్టాల రిజిస్ట్రేషన్ పత్రాల పంపిణీ కార్యక్రమంలో మంత్రి సురేష్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. జగనన్న కాలనీల్లో ఇంటి స్థలాలకు 2020లో డీకే పట్టాలు ఇచ్చామని, వాటిని ఇప్పుడు రిజిస్ట్రేషన్ చేయించి ఇస్తున్నామని వెల్లడించారు. తద్వారా పదేళ్ల తరువాత లబ్ధిదారులకు పూర్తి స్థాయి యాజమాన్య హక్కులు దక్కుతాయని పేర్కొన్నారు. ఇంటి పత్రాలతో బ్యాంకు రుణం పొందవచ్చని, అత్యవసర పరిస్థితిలో విక్రయించుకోవచ్చని చెప్పారు.

కొండపి నియోజకవర్గంలోని ఆరు మండలాల్లో 9,261 మందికి ఇళ్ల పట్టాలు ఇచ్చామని, వారిలో 6,500 మందికి రిజిస్ట్రేషన్ పత్రాలు అందిస్తున్నామన్నారు. ప్రస్తుతం సింగరాయకొండ మండలంలో 3,675 పట్టాలకుగాను 2,445 మందికి, పొన్నలూరులో 1,022 పట్టాలకుగాను 917 మందికి, జరుగుమల్లిలో 1,172 పట్టాలకుగాను 882 మందికి, మద్దిపూడిలో 1,042 పట్టాలకుగాను 550 మందికి, టంగుటూరులో 1,186 పట్టాలకుగాను 981 మందికి, కొండపిలో 1,158 పట్టాలకుగాను 673 మందికి రిజిస్ట్రేషన్ పత్రాలు అందిస్తున్నామని వివరించారు. కొన్ని లేఅవుట్లలో ప్లాట్లు నివాసానికి అనుకూలంగా లేవనే కారణంలో లబ్ధిదారులు ఇళ్లు కట్టుకునేందుకు ఆసక్తి చూపలేదని, అనువైన ప్రభుత్వ స్థలాలు ఎంపిక చేసి ఇవ్వాలని తహసీల్దార్లను మంత్రి ఆదేశించారు.

భూ సురక్ష పథకంతో రైతులకు మేలు

రాష్ట్రంలో భూములను రీసర్వే చేయడానికి గత ప్రభుత్వాలు సాహసం చేయలేదని, కానీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి భూ హక్కు–భూ సురక్ష పథకం ద్వారా రీ సర్వే చేయించేందుకు సాహసోపేత నిర్ణయం తీసుకున్నారని మంత్రి సురేష్ కొనియాడారు. కార్యక్రమంలో ఎంపీపీలు కట్టా శోభారాణి, కె మాధవరావు, తహసీల్దార్ భవానీశంకర్, పార్టీ మండల అధ్యక్షుడు, వైస్ ఎంపీపీ సామంతుల రవికుమార్‌రెడ్డి, మల్లవరపు రాఘవరెడ్డి, పి.బాలకోటిరెడ్డి, బత్తిన మదన మనోహర్, కనుమళ్ల సొసైటీ అధ్యక్షుడు మలినేని వెంకటేశ్వర్లు, మండల జేసీఎస్ కన్వీనర్ పిల్లి తిరుపతిరెడ్డి, పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, ఆరు మండలాల అధికారులు పాల్గొన్నారు.

పోలియో రహిత సమాజమే లక్ష్యం



బొట్లగూడూరులో పల్స్‌పోలియోను ప్రారంభిస్తున్న డాక్టర్, నాయకులు



సీఎస్‌పురంలో పల్స్‌పోలియోను ప్రారంభిస్తున్న ఎస్సై, వైద్యసిబ్బంది



కొండారెడ్డిపల్లిలో పోలియో చుక్కలు వేస్తున్న వైస్ ఎంపీపీ రుద్రపాటి శోభ

పామూరు: పోలియో రహిత సమాజ నిర్మాణం ప్రతి ఒక్కరి బాధ్యత అని డాక్టర్ విజయ్‌కుమార్, వైఎస్సార్ సీపీ జిల్లా కార్యవర్గ సభ్యుడు కల్లూరి రామిరెడ్డి అన్నారు. మండలంలోని బొట్లగూడూరులో ఆదివారం పల్స్ పోలియోను ప్రారంభించారు. మండలంలో 5515 మందికి పిల్లలకు గాను 5420 మందికి పోలియోచుక్కలు వేసినటు డాక్టర్ విజయ్‌కుమార్ తెలిపారు. కార్యక్రమంలో ఏఎంసీ వైస్ చైర్మన్ షేక్. చాంద్‌బాషా, మాజీ వైస్ ఎంపీపీ పువ్వాడి రాంబాబు, అంబటి కొండారెడ్డి, గట్లా విజయభాస్కర్‌రెడ్డి, షేక్. హాజీగౌస్, డాక్టర్ హరాబాబు, నరేష్, రవళి ప్రియాంక్, డాక్టర్ రుబీనా, హెచ్‌ఈఓ పెరుగు శ్రీధర్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

సీఎస్‌పురం(పామూరు): పోలియో నియంత్రణ ప్రతి ఒక్కరి బాధ్యత అని ఎంపీడీఓ జి.క్రిష్టయ్య, ఎస్సై బి.ప్రేమ్‌కుమార్ అన్నారు. మండలంలో ఐదేళ్ల లోపు చిన్నారులు 3926 ఉండగా వారిలో 97 శాతం 3811 మందికి పోలియో చుక్కలు వేసినట్లు డాక్టర్ సందిరెడ్డి మురళి తెలిపారు. డాక్టర్ హోమద్యుతి, సీహెచ్‌ఓ ఆవుల మురళి, డాక్టర్ గౌస్ పాల్గొన్నారు.

వెలిగండ్ల: మండలంలో 98.47శాతం పల్స్ పోలియో చుక్కలు వేసినట్లు డాక్టర్ షేక్ ఫిరోజ్ తెలిపారు. 1772 మందికిగాను 1745 మందికి చుక్కలు వేసినట్లు వివరించారు. సర్పంచ్‌లు, ఆరోగ్య సిబ్బంది. అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

పీసీపల్లి: మండలంలో పల్స్ పోలియో 99 శాతం పూర్తయిందని వైద్యాధికారి ఎస్ యషిత, మంజుల, లక్ష్మీ సుజాత అన్నారు. మండలంలోని 3592 చిన్నారులకు పోలియో చుక్కలు వేయాలని లక్ష్యంగా పెట్టుకోగా 3541 మందికి పోలియో చుక్కలు వేసినట్లు తెలిపారు. మిగిలిన 196 మందికి సోమ, మంగళవారాల్లో ఇంటి వద్దకు వచ్చి పూర్తి చేస్తామన్నారు. గోపవరపు వారిపల్లి ఎలిమెంటరీ పాఠశాలలో మండల కన్వీనర్ గోపవరపు బొర్రారెడ్డి ప్రారంభించారు.

హనుమంతునిపాడు: నూరుశాతం చిన్నారులకు పల్స్ పోలియో చుక్కలు వేయాలని వైస్ ఎంపీపీ రుద్రపాటి శోభ, మెడికల్ ఆఫీసర్ దార్ల సందీప్ అన్నారు. కొండారెడ్డిపల్లి, హనుమంతునిపాడు సచివాలయాల్లో ఏర్పాటు చేసిన పల్స్ పోలియో కేంద్రాల్లో వారు పోలియో చుక్కల కార్యక్రమాన్ని ప్రారంభించారు. 2426 మందికిగాను 2365 మందికి పోలియో చుక్కలు వేశామన్నారు. కూటాగుండ్ల సర్పంచ్ గాలం రామక్రిష్ణా, గాయం రామక్రిష్ణారెడ్డి, కొండారెడ్డిపల్లి సర్పంచ్ కలుకూరి దేవకరుణమ్మ సూపర్‌వైజర్లు షేక్ గౌష్ నిషాబేగం, ఈఓఆర్డీ షేక్ షరీఫ్, గ్రామ కార్యదర్శులు పాల్గొన్నారు.

కనిగిరి రూరల్: పోలియో రహిత సమాజ స్థాపకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని రెడ్డి కార్పొరేషన్ చైర్మన్, పార్టీ నియోజకవర్గ ఎన్నికల పరిశీలకుడు చింతల చెరువు సత్యన్నారాయణరెడ్డి అన్నారు. పట్టణంలోని 18వ వార్డులో నిర్వహించిన పల్స్ పోలియో కేంద్రంలో చిన్నారులకు పోలియో చుక్కలు వేసి, కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా చింతల చెరువు సత్యన్నారాయణరెడ్డి మాట్లాడుతూ తల్లి దండ్రులు విధిగా తమ పిల్లలకు పోలియో చుక్కలు వేయించాలన్నారు. మున్సిపల్ చైర్మన్ ఎస్‌కే అబ్దుల్ గఫార్, డిప్యూటీ డీఎంఅండ్‌హెచ్‌ఎం డాక్టర్ సృజన, వైస్ చైర్మన్లు పులి శాంతి గోవర్ధన్‌రెడ్డి, ఆర్ మాణిక్యరావు, కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.



జరుగుమల్లిలో పోలియో చుక్కలు వేస్తున్న ఎంపీడీఓ జలజాక్షి



మద్దిపూడిలో చిన్నారులకు పల్స్‌పోలియో చుక్కలు వేస్తున్న వైద్యులు

ఉలవపాడు: మండలంలో పల్స్‌పోలియో 97 శాతం పూర్తి చేసినట్లు వైద్యాధికారులు శ్రీనివాసరావు, రమ్యజ్యోతి తెలిపారు. మొత్తం 54 బూత్‌లను ఏర్పాటు చేసి ఐదేళ్ల లోపు చిన్నారులకు పోలియో చుక్కలు వేసినట్లు పేర్కొన్నారు.

వలేటివారిపాలెం: మండలంలో 96.72 శాతం పోలియో చుక్కలు వేసినట్లు వైద్యాధికారి డాక్టర్ శ్రీనివాసరావు తెలిపారు. మొత్తం 3,963 మంది చిన్నారులకు పోలియో చుక్కలు వేయాలని లక్ష్యం పెట్టుకోగా 3,835 మందికి వేశామన్నారు. కార్యక్రమంలో డాక్టర్ శివప్ప, డాక్టర్ మణిదీపిక, ఏఎన్‌ఎంలు, ఎంఎల్‌హెచ్‌పీలు పాల్గొన్నారు.

గుడ్లూరు: మండలంలో 4849 మంది చిన్నారులకు పోలియో చుక్కలు వేసినట్లు వైద్యాధికారి డాక్టర్ మారుతీరావు తెలిపారు. ఎంపీపీ పులి రమేష్, జెడ్పీటీసీ కోర్సిపాటి బాపిరెడ్డి, ఈఓపీఆర్డీ వెంకటేశ్వర్లు పోలియో చుక్కలు ప్రారంభించారు. డీవైఎంహెచ్‌ఓ డాక్టర్ ప్రియంవద గుడ్లూరు, గుళ్లపాలెం గ్రామాల్లో పల్స్‌పోలియోను పరిశీలించారు. డాక్టర్ సాయిప్రియాంక, సీహెచ్‌ఓలు భాస్కరరావు, ఆరీఫ్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

కందుకూరు రూరల్: మండలంలోని కొండముడుసుపాలెంలో పోలియో చుక్కల కార్యక్రమాన్ని డిప్యూటీ డీఎంఅండ్‌హెచ్‌ఓ ఎం. ప్రియంవద పరిశీలించారు. చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. మాచవరంలో సర్పంచ్ లలిత, ఎంపీటీసీలు శ్రీనివాసులరెడ్డి, కోటేశ్వరరావులు చిన్నారులకు పోలియో చుక్కలు వేసి ప్రారంభించారు. మండలంలో మొత్తం 5109 మంది పిల్లలకు గాను 5009 మందికి పోలియో చుక్కలు వేసినట్లు వైద్యాధికారిణి జువేరియాభాను తెలిపారు. కందుకూరు అర్బన్ పరిధిలో ఏరియా వైద్యశాలలో సూపరింటెండెంట్ శకుంతల, డిప్యూటీ డీఎంఅండ్‌హెచ్‌ఓ ఎం.ప్రియంవద చుక్కలు వేసి ప్రారంబించారు. 5457 మంది పిల్లలకు పోలియో చుక్కలు వేసినట్లు అర్బన్ హెల్త్ సెంటర్ వైద్యులు పి.బ్యూలాగ్రేస్ తెలిపారు. పీహెచ్‌ఎన్ పద్మావతి, శోభ సుధాకర్, సూపర్‌వైజర్లు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

లింగసముద్రం: మండలంలో 3014 మందికి పోలియో చుక్కలు వేయాలని లక్ష్యంగా పెట్టుకోగా 2894 మందికి చుక్కలు వేసినట్లు వైద్యాధికారి డాక్టర్ రమేష్ తెలిపారు. మిగిలిన 120 మంది పిల్లలకు సోమ, మంగళవారాల్లో వైద్య సిబ్బంది ఇంటింటికీ వెళ్లి పోలియో చుక్కలు వేస్తారన్నారు. డాక్టర్ అనూరాధ, సీహెచ్‌ఓ జి.శ్రీనివాసులు పాల్గొన్నారు.

పోలియో రహిత సమాజాన్ని నిర్మిద్దాం

పొన్నలూరు: పుట్టిన బిడ్డ నుంచి ఐదేళ్లలోపు చిన్నారులకు పోలియో చుక్కలు అందించి పోలియో రహిత గ్రామాలను నిర్మిద్దామని జెడ్పీటీసీ బెజవాడ వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. స్థానిక పంచాయతీ కార్యాలయంలో ఆదివారం పల్స్ పోలియో కేంద్రాన్ని ఆయన ప్రారంభించి చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. మండలంలో పల్స్ పోలియో 98 శాతం పూర్తి చేసినట్లు డాక్టర్ కృష్ణచైతన్య తెలిపారు. సోమ, మంగళవారాల్లో ఆరోగ్య సిబ్బంది గ్రామాల్లో పర్యటించి పోలియో చుక్కలు వేస్తారని చెప్పారు.

టంగుటూరు: టంగుటూరు పీహెచ్‌సీ పరిధిలో 6414 మంది పిల్లలకుగాను 6230 మందికి పోలియో చుక్కలు వేసినట్లు వైద్యాధికారి డాక్టర్ ప్రసాద్‌బాబు తెలిపారు. స్థానిక టోల్ ప్లాజాకు ఇరువైపులా సింహపురి ఎక్స్‌ప్రెస్ వే లిమిటెడ్ సహకారంతో పిల్లలకు పోలియో చుక్కలు వేశారు. కార్యక్రమంలో బాలాజీ, సీహెచ్‌ఓ మాతయ్య, వైద్య సిబ్బంది, ప్రాజెక్ట్ హెడ్ శివకుమార్, మేనేజర్లు చక్రవర్తి, కోటేశ్వరరావు, గణేష్, సాంబశివరావు, పీఆర్వో నరసింహరావు, సిబ్బంది పాల్గొన్నారు.

జరుగుమల్లి: పోలియో చుక్కలు ప్రతి చిన్నారికి వేయాలని ఎంపీడీఓ జలజాక్షి సూచించారు. జరుగుమల్లి మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో ఆదివారం పల్స్ పోలియోను ప్రారంభించారు. జరుగుమల్లి పీహెచ్‌సీ పరిధిలో 2626 మంది చిన్నారులకుగాను 2547 మందికి పోలియో చుక్కలు వేసినట్లు డాక్టర్ కావ్యశ్రీ తెలిపారు. కామేపల్లి పీహెచ్‌సీ పరిధిలో 1504 మంది చిన్నారులకుగాను 1471 మందికి పోలియో చుక్కలు వేసినట్లు డాక్టర్ జి.రేష్మి తెలిపారు. కార్యక్రమంలో వైద్య సిబ్బందితోపాటు వైఎస్సార్ సీపీ నాయకులు దుంపా అనిల్‌కుమార్ రెడ్డి, ఏఎన్‌ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

మద్దిపూడి: మండలంలో 2,163 మంది చిన్నారులకు గాను 2,066 మంది పిల్లలకు పోలియో చుక్కలు వేసినట్లు మద్దిపూడి పీహెచ్‌సీ వైద్యాధికారులు వీరబాబు, విద్యాసాగర్ తెలిపారు. పల్స్ పోలియో కార్యక్రమంలో కమ్యునిటీ ఆఫీసర్ నాగేశ్వరరావు, ఆశా, అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆయాలు పాల్గొన్నారు.



వెలిగండ్లలో పల్స్ పోలియో చుక్కలు వేస్తున్న డాక్టర్, సర్పంచ్



చిన్నారికి పోలియో చుక్కలు వేస్తున్న బొర్రారెడ్డి



చిన్నారులకు పోలియో చుక్కలు వేస్తున్న రెడ్డి కార్పొరేషన్ చైర్మన్ సత్యన్నారాయణరెడ్డి



కొండముడుసుపాలెంలో పోలియో చుక్కలు వేస్తున్న డీవైఎంహెచ్‌ఓ ఎం.ప్రియంవద



ఉలవపాడులో పోలియో చుక్కలు వేస్తున్న వైద్యాధికారి రమ్యజ్యోతి



సింగరాయకొండ రైల్వేస్టేషన్‌లో పోలియో చుక్కలు వేస్తున్న వాసవీ వనితా క్లబ్ సభ్యులు



పొన్నలూరులో చిన్నారికి పోలియో చుక్కలు వేస్తున్న జెడ్పీటీసీ వెంకటేశ్వర్లు



టంగుటూరు టోల్ ప్లాజా వద్ద పోలియో చుక్కలు వెస్తున్న వైద్య సిబ్బంది

దద్దాలను అత్యధిక మెజారిటీతో గెలిపించండి



బెంగళూరులో సమావేశంలో పార్టీ నేతలతో దద్దాల నారాయణ యాదవ్

- శాప్ చైర్మన్ బైరెడ్డి సిద్దార్థరెడ్డి

కనిగిరి రూరల్: రానున్న ఎన్నికల్లో యువకుడు, విద్యా వంతుడైన దద్దాల నారాయణను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని శాప్ చైర్మన్ బైరెడ్డి సిద్దార్థరెడ్డి కోరారు. బెంగళూరులో కనిగిరి నియోజకవర్గ వాసుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా బైరెడ్డి సిద్దార్థరెడ్డి మాట్లాడుతూ వైఎస్సార్ సీపీ హయాంలో బీసీలకు పెద్దపీట వేశారని కొనియాడారు. సామాజిక సాధికతరకు వైఎస్సార్ సీపీ ప్రభుత్వం నిదర్శనమన్నారు. పార్టీ శ్రేణులంతా సమష్టిగా, ప్రణాళికా బద్ధంగా పనిచేసి దద్దాల నారాయణను ఎమ్మెల్యేగా, జగన్‌మోహన్‌రెడ్డిని మళ్లీ సీఎం చేయాలని పిలుపునిచ్చారు. కనిగిరి ఇన్‌చార్జి దద్దాల నారాయణ యాదవ్ మాట్లాడుతూ జగనన్న ఆశీస్సులు, వాసన్న దీవెనలతో వచ్చాను.. త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటేసి తనను ఆశీర్వదించాలని కోరారు. అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పరిపాలన చేస్తున్నట్లు చెప్పారు. సంక్షేమ పథకాలతో దేశంలోనే ఆదర్శ ముఖ్యమంత్రిగా సీఎం వైఎస్ జగన్ నిలిచారని కొనియాడారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ తూమాటి మాధవరావు, పీడీసీసీబీ చైర్మన్ వైఎం ప్రసాద్‌రెడ్డి(బన్నీ), జెడ్పీటీసీలు గుంటక తిరుపతిరెడ్డి, మడతల కస్తూరిరెడ్డి, దేవకి వెంకటేశ్వర్లు, యాదాల సాయి, మేకల శ్రీనివాసుల యాదవ్, ఓకేరెడ్డి, ఉపసర్పంచ్ వై వెంకట సాయికుమార్, రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు ఎస్ మోహన్ రెడ్డి, నారాయణరెడ్డి, మల్లికార్జునరెడ్డి, కటికల వెంకట రత్నం, జైరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సిద్ధమూర్తిని పరామర్శ

ఇటీవల అనారోగ్యంతో ఆపరేషన్ చేయించుకున్న సీఎస్‌పురం మండల నాయకుడు సిద్ధమూర్తి మల్లికార్జునను ఆదివారం బెంగళూరులో దద్దాల నారాయణ యాదవ్ పరామర్శించారు.

అభివృద్ధి, సంక్షేమంతో మళ్లీ విజయం



చిలంకూరులో ప్రచారం నిర్వహిస్తున్న నేతలు

పామూరు: వైఎస్సార్ సీపీ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, చేస్తున్న అభివృద్ధే వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో విజయపథంలో నడిపిస్తాయని పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యుడు కల్లూరి రామిరెడ్డి, ఏఎంసీ వైస్ చైర్మన్ షేక్.చాంద్‌బాషా అన్నారు. మండలంలోని చిలంకూరు, దాదిరెడ్డిపల్లె, చట్టుమడుగు గ్రామాల్లో ఆదివారం వైఎస్సార్‌సీపీ స్థానిక ప్రజాప్రతినిదులు, నాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. అనంతరం ఆయా గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఇంటికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు పార్టీ, కులం, మతాలకు అతీతంగా అర్హతే ప్రామాణికంగా అందించిన ఏకైక సీఎం జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. నాడు జన్మభూమి కమిటీల పేరుతో పేదల పథకాలను టీడీపీ నాయకులు, కార్యకర్తలు కాజేశారన్నారు. సంక్షేమ పథకాల అమలులో మహిళలకు అధికప్రాధాన్యం ఇచ్చి సీఎం జగన్ మహిళా పక్షపాతిగా నిలిచారన్నారు. ప్రభుత్వ పథకాల ద్వారా లబ్ధి పొంది ఉంటేనే ఓటు వేయండని పిలుపునిచ్చిన దమ్మున్న ఏకైక సీఎం కూడా జగన్‌మోహన్‌రెడ్డి మాత్రమేనన్నారు. ప్రజలంతా జగన్‌మోహన్‌రెడ్డిని మరోమారు సీఎంగా చేసేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. నియోజకవర్గ సమన్వయకర్త డాక్టర్ దద్దాల నారాయణయాదవ్ విజయానికి పార్టీ నాయకులు, కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలని ఓటర్లను అభ్యర్థించారు. కార్యక్రమంలో పార్టీ మండల మాజీ అధ్యక్షుడు అంబటి కొండారెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ పువ్వాడి రాంబాబు, పార్టీ బూత్ కమిటీ మండల అధ్యక్షుడు గట్లా విజయభాస్కర్‌రెడ్డి, మందా నారాయణరెడ్డి, మిరియం రామారావు, పిడికిటి నారాయణ, జే.గోవిందయ్య, గంటా రమణయ్య, భాస్కర్, కోడూరి రామసుబ్బారెడ్డి, ప్రహ్లాద పాల్గొన్నారు.

వెల్లువెత్తిన అభిమానం



బుర్రా మధుసూధన్‌తో ప్రకాశం కాలనీ మహిళలు

కందుకూరు: కందుకూరు నియోజకవర్గ సమన్వయకర్త బుర్రా మదుసూదన్ యాదవ్‌ను ఆదివారం ప్రకాశం కాలనీ వాసులు భారీగా తరలి వచ్చి మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా బుర్రా మాట్లాడుతూ నియోజకవర్గంలో ప్రతి కార్యకర్తకు అందుబాటులో ఉంటానని, ఏ సమస్య వచ్చిన నా వద్దకు రావచ్చని భరోసా ఇచ్చారు. వచ్చే ఎన్నికల్లో వైఎస్సార్ సీపీని గెలిపించడమే లక్ష్యంగా, జగన్‌మోహన్‌రెడ్డిని మళ్లీ సీఎం చేసేందుకు శక్తి వంచన లేకుండా కృషి చేయాలని సూచించారు.

ఇసుక ట్రాక్టర్ పట్టివేత

లింగసముద్రం: అక్రమంగా ఇసుక తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్‌ను పట్టుకుని పోలీస్‌స్టేషన్‌కు తరలించినట్లు ఎస్‌హెచ్‌ఓ ఎ.మల్లికార్జునరావు తెలిపారు. మండలంలోని వీఆర్ కోట వద్ద ఉన్న మన్నేరు నుంచి ఆదివారం మధ్యాహ్నం ఇసుకను తరలిస్తున్నట్లు సమాచారం అందడంతో సిబ్బందితో వెళ్లి ఇసుక ట్రాక్టర్‌ను వీఆర్‌కోట గ్రామ సమీపంలోని రైస్ మిల్లు వద్ద అదుపులోనికి తీసుకుని పోలీస్‌స్టేషన్‌కు తరలించి డ్రైవర్‌పై కేసు నమోదు చేసినట్లు ఎస్‌హెచ్‌ఓ చెప్పారు.

పొగాకు బ్యారన్ దగ్ధం



మంటలు ఆర్పుతున్న అగ్నిమాపక సిబ్బంది

జరుగుమల్లి: మండల పరిధిలోని పచ్చవ గ్రామంలో ఆదివారం సాయంత్రం ప్రమాదవశాత్తు పొగాకు బ్యారన్ దగ్ధమైంది. గ్రామానికి చెందిన తాటికొండ రామచంద్రరావు బ్యారన్ లీజుకు తీసుకుని పొగాకు క్యూరింగ్ చేస్తున్నారు. ఈ క్రమంలో పొగాకు అల్లుడు కర్ర జారి మొద్దు గొట్టంపై పడటంతో మంటలు చెలరేగి బ్యారన్ మొత్తం తగలబడింది. మొత్తం రూ.4.50 లక్షల మేర నష్టం వాటిల్లిందని బాధిత రైతులు ఆవేదన వ్యక్తం చేశారు.

గ్రంథాలయంలో పోటీలు



విద్యార్థినికి బహుమతి అందిస్తున్న వర్ధనరాజు

టంగుటూరు: స్థానిక గ్రంథాలయంలో చదవడం నాకిష్టం కార్యక్రమం ఆదివారం నిర్వహించినట్లు గ్రంథాలయ నిర్వాహకుడు గుమ్మడి వర్ధనరాజు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పోటీలు నిర్వహించారు. ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థిని నందినికి బహుమతి అందించారు. తల్లితండ్రులు తమ పిల్లలను ప్రతి ఆదివారం గ్రంథాలయాలకు పంపాలని కోరారు.

నేడు సచివాలయ భవనాలు ప్రారంభం

జరుగుమల్లి: మండల పరిధిలోని చింతలపాలెం గ్రామంలో నిర్మించిన నూతన సచివాలయ భవనాలను రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖా మంత్రి, వైఎస్సార్ సీపీ కొండపి నియోజకవర్గ సమన్వయకర్త డాక్టర్ ఆదిమూలపు సురేష్ సోమవారం ప్రారంభిస్తున్నట్లు ఆ పార్టీ నాయకురాలు పల్లా అనూరాధ తెలిపారు. చింతలపాలెం గ్రామంలో సాయంత్రం నాలుగు గంటలకు రూ.43.60 లక్షలతో నిర్మించిన సచివాలయ భవనం, రూ.23.94 లక్షలతో నిర్మించిన రైతు భరోసా కేంద్రం, రూ.17.67 లక్షలతో నిర్మించిన జగనన్న పాల వెల్లువ కేంద్రాన్ని మంత్రి ప్రారంభిస్తారని వివరించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బాలినేని ప్రణీత్‌రెడ్డి హాజరవుతున్నారని తెలిపారు.

పోలేరమ్మకు ప్రత్యేక పూజలు



పొంగళ్లు పెట్టి మెక్కులు చెల్లిస్తున్న భక్తులు

జరుగుమల్లి: మండలంలోని కామేపల్లి పోలేరమ్మ ఆలయంలో భక్తులు ఆదివారం పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు శ్రీధర శ్రీనివాస శర్మ అభిషేకాల అనంతరం పోలేరమ్మ మూలవిరాట్‌ను ప్రత్యేకంగా అలంకరించారు. ఆలయ ప్రాంగణంలో భక్తులు పొంగళ్లు పెట్టి జంతు బలులిచ్చి మెక్కులు చెల్లించారు. భక్తులకు అసౌకర్యం కలగకుండా ఈఓ రావెళ్ల శివశంకర్, ధర్మకర్తల మండలి సభ్యులు ఏర్పాట్లను పర్యవేక్షించారు.

నిత్య జీవితానికి దగ్గరగా సైన్స్

చీరాల అర్బన్: సైన్స్ అనేది నిత్య జీవితానికి దగ్గరగా ఉంటుందని శ్రీగౌతమి విద్యాసంస్థల అధినేత ఎం.వెంకటేశ్వర్లు అన్నారు. జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా ఆదివారం చీరాలలోని శ్రీరాఘవేంద్ర పబ్లిక్ స్కూల్‌లో వైజ్ఞానిక ప్రదర్శనను ఆయన ఆంధ్రప్రదేశ్ శాస్త్ర సాంకేతిక మండలి బాపట్ల జిల్లా కో–ఆర్డినేటర్ పవని భానుచంద్రమూర్తితో కలిసి ప్రారంభించారు. సౌరశక్తి వంటి సహజ వనరులను సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన ప్రదర్శనలను పరిశీలించారు. కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ గవిని మణికుమార్, ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.